
andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 41.3, కనిష్ఠం 28.9
ఆదిలాబాద్ జిల్లా వార్తలు
1
శుక్రవారం 26 ఏప్రిల్ 2024





● సమయం దగ్గర పడడంతో నామినేషన్ వేసేందుకు పరుగులు తీస్తున్న అభ్యర్థి



● నామినేషన్ దాఖలుకు సమయం ముగిసినట్లు ప్రకటిస్తున్న ఎన్నికల సిబ్బంది



● మద్దతుదారులతో కలిసి నామినేషన్ దాఖలు చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ

ముగిసిన నామినేషన్ల పర్వం

- ముగిసిన లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల పర్వం
- 26న పరిశీలన.. 29న ఉపసంహరణ
- 23 మంది అభ్యర్థులు.. 42 నామినేషన్ల దాఖలు
- ప్రచారానికి మిగిలింది పక్షం రోజులే..
- మరింత హీటెక్కనున్న లోక్‌సభ రాజకీయం
- ఇప్పటికే ప్రచారానికి సిద్ధమైన ఆయా ప్రధాన పార్టీల నేతలు

ఆదిలాబాద్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల తొలిఘట్టమైన నామినేషన్ల పర్వం గురువారంతో ప్రశాంతంగా ముగిసింది. ఏప్రిల్ 18 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ వారంరోజుల పాటు కొనసాగింది. చివరి రోజైన గురువారం పెద్దమొత్తంలో 18 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇప్పటివరకు 23మంది అభ్యర్థులు 42 నామినేషన్ సెట్లను దాఖలు చేశారు. ఈసారి అన్ని పార్టీలు అభ్యర్థులను ముందుగానే ప్రకటించడంతో అనుకున్న సమయానికే నామినేషన్లను దాఖలుచేశారు. నామ పత్రాలను దాఖలు చేసిన ప్రధానపార్టీల అభ్యర్థులు ఇక లోక్‌సభ సమరానికి సై అంటూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఎన్నికల ప్రచారానికి మరో పక్షం రోజుల సమయం మాత్రమే మిగిలి ఉండడంతో ఎన్నికల హడావుడి మొదలైంది. కావాల్సిన ప్రచార సామగ్రితోపాటు నియోజకవర్గాల వారిగా నేతలకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తూ చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రత్యేకదృష్టిని సారిస్తున్నారు. ఓటర్ల మద్దతును కూడగట్టేందుకు ఒక్క క్షణం కూడా వృధా చేయకుండా ప్రచారకార్యక్రమాలను రూపొందిస్తున్నారు. లోక్‌సభ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ప్రచారం చేపట్టేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. దాదాపుగా అన్ని నియోజక వర్గాల్లో పర్యటించిన అభ్యర్థులు ప్రచారంతో మరింత దూకుడును పెంచుతున్నారు. అయితే బీజేపీ మోదీ ఈమేజ్, యువత ఓట్లతో గెలుపుధీమాతో కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ అధికారం, అభివృద్ధినే ప్రధానంగా నమ్ముకుంటు గెలువాలని ప్రయత్నాలు చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధే గెలిపిస్తుందని బీఆర్‌ఎస్ గట్టిగా నమ్ముతోంది. మిగితా పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు సైతం ఈ ఎన్నికల్లో తమ ఉనికిని చాటుకునే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. కొంత మంది స్వతంత్ర అభ్యర్థులు గెలిచే అవకాశాలు పెద్దగా లేకపోయినా ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపోటములపై ప్రభావం చూపే అవకాశం ఉందన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. మొత్తానికి నామినేషన్‌ల దాఖలు ముగిసిపోవడంతో ఇక అభ్యర్థులు ప్రచారం పైననే ప్రధానంగా దృష్టి సారిస్తున్నారు.

బరిలో ఉండేదెవరో..

ఆదిలాబాద్ లోక్‌సభ స్థానం కోసం అభ్యర్థులు వేసిన నామినేషన్లను ఎన్నికల అధికారులు సోమవారం పరిశీలించనున్నారు. ఈనెల 29న నామినేషన్ల ఉపసంహరణకు గడువు సమయం ముగియనుంది. ఆ తర్వాతే లోక్‌సభ బరిలో ఎంతమంది అభ్యర్థులు ఉంటారనేది తేలిపోనుంది. మూడు ప్రధానపార్టీల అభ్యర్థులు బరిలో నిలువడం ఖాయంగానే కనిపిస్తోంది. చిన్న పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థుల్లో ఎవరు ఎన్నికల బరిలో నుంచి తప్పుకుంటారోనన్న ఆసక్తి రేపుతోంది. ఈనెల 29 తర్వాతనే లోక్‌సభ బరిలో నిలిచే అభ్యర్థులు ఎవరన్నది ఖాయం కానుంది. కొంత పలుకుబడి, పట్టు ఉన్న స్వతంత్ర అభ్యర్థులను తమవైపు తిప్పుకునేందుకు ప్రధాన పార్టీలు ప్రయత్నాలు మొదలుపెట్టాయి. దీంతో ఎన్నికల బరిలో ఎవరు ఉంటారో మరెవరు తప్పుకుంటారో ప్రధాన చర్చనీయాంశంగా మారింది.

42 నామినేషన్లు దాఖలు

లోక్‌సభ స్థానానికి మొత్తం 23 మంది అభ్యర్థులు 42 నామినేషన్ సెట్లను దాఖలు చేశారు. బీఆర్‌ఎస్ అభ్యర్థిగా ఆత్రంసక్కు, కాంగ్రెస్ అభ్యర్థిగా ఆత్రం సుగుణ, బీజేపీ అభ్యర్థిగా గోడంనగేష్, స్వతంత్ర అభ్యర్థులుగా పలువురు నామినేషన్లు వేశారు. టీడీపీ, వామపక్షాల నుంచి ఎవరు నామినేషన్ వేసేందుకు ఆసక్తి చూపడం లేదు. మొత్తానికి బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ ప్రధాన పార్టీల మధ్యనే రసవత్తరమైన పోరు కనిపిస్తుంది. బీజేపీ అభ్యర్థి గోడంనగేష్ 4 నామినేషన్ సెట్లను దాఖలు చేయగా బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఆత్రంసక్కు 3 సెట్లు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణ 4 నామినేషన్ సెట్లను దాఖలు చేశారు. ముందు జాగ్రత్తగా ప్రధాన పార్టీలన్ని మరో అభ్యర్థితో నామినేషన్ సెట్‌ను దాఖలు చేయించాయి. పార్టీ ప్రకటించిన అభ్యర్థి నామినేషన్ పత్రాలు సరిగా ఉంటే పార్టీల నుంచి దాఖలు చేసిన అభ్యర్థులు తమ నామపత్రాలను ఉప సంహరించుకోనున్నారు. 2019 ఎన్నికల్లో 16మంది అభ్యర్థులు 26నామినేషన్ సెట్లను దాఖలు చేయగా ఈసారి అభ్యర్థులతోపాటు నామినేషన్లు భారీగా పెరిగాయి.

పక్షం రోజులే కీలకం

వచ్చేనెల 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. ఎన్నికలకు 48గంటల ముందే ప్రచారాన్ని నిలిపివేయాల్సి ఉంటుంది. అంటే ఏప్రిల్ 11 సాయంత్రం వరకే ప్రచారానికి అవకాశం ఉంటుంది. దీంతో మిగిలిన ఈ పక్షం రోజులే అభ్యర్థులకు ఎంతో కీలకంగా మారనుంది. ప్రచారానికి సమయం లేకపోవడంతో నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించేందుకే పార్టీలు ప్రత్యేక దృష్టిని సారిస్తున్నాయి. పక్షం రోజుల్లో గ్రామ గ్రామాన ప్రచారం చేయడం కష్ట సాధ్యం కావడంతో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్‌లు ప్రత్యేక సమావేశాల వైపే మొగ్గు చూపుతున్నాయి. మండలస్థాయి ముఖ్య నేతలను కలుస్తూ ప్రచారం నిర్వహించనున్నారు. అసలే జిల్లాలో మండిపోతున్న ఎండలకు రోజంతా ప్రచారం చేయడం కష్టంగానే కనిపిస్తోంది. ఉన్న సమయాన్ని కూడా సరిగ్గా సద్వినియోగం చేసుకుంటేనే అభ్యర్థులకు విజయ అవకాశాలు మెరుగు పడతాయి. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా అభ్యర్థులు ప్రచారానికి దిగుతున్నారు. అలాగే పార్టీల ముఖ్యనేతల ప్రచారాలతో మరింత ఊపునిచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

● ఆదిలాబాద్ లోక్‌సభ స్థానానికి నామినేషన్ వేసిన అభ్యర్థులు

అభ్యర్థి పేరు	పార్టీ పేరు	వేసిన నామినేషన్ సెట్లు
1. గోడంనగేష్	బీజేపీ	5
2. ఆత్రంసక్కు	బీఆర్ఎస్	4
3. ఆత్రంసుగుణ	కాంగ్రెస్	4
4. రాథోడ్‌సుభాష్	స్వతంత్ర	4
5. మాలోత్‌శ్యామ్‌లాల్‌నాయక్	ఆధార్‌పార్టీ	1
6. మేస్రంగంగాదేవి	స్వతంత్ర	3
7. గేడంసాగర్	ఇండియాప్రజాబంద్‌పార్టీ	3
8. చాహాన్‌రాము	స్వంతంత్ర	1
9. రాథోడ్‌రమేష్	బీజేపీ పార్టీ	1
10. కొడప వామన్‌రావు	గోండ్వానదండకారణ్య పార్టీ	2
11. నేతావాత్‌రాందాస్	స్వతంత్ర	1
12. కుమ్రంమంత్తయ్య	స్వతంత్ర	2
13. ఆత్రంభీంరావ్	స్వతంత్ర	1
14. మడావి వెంకట్‌రావు	రాష్ట్రీయమానవపార్టీ	1
15. నైతం రవీందర్	స్వతంత్ర	1
16. ఆత్రంభాస్కర్	కాంగ్రెస్	1
17. దారావత్‌నరేందర్	బీఆర్ఎస్	1
18. పెందూరుసుధాకర్	స్వతంత్ర	1
19. మేస్రంజంగుబాపు	బీఎస్పీ	1
20. చౌహాన్‌సుదర్శన్	అన్నవైఎస్ఆర్‌పార్టీ	1
21. రాథోడ్‌రాజు	స్వతంత్ర	1
22. నూనావత్‌తిరుపతి	విద్యార్థుల రాజకీయ పార్టీ	1
23. భుక్యజయవంత్‌రావ్	స్వతంత్ర	1

వివాహితపై లైంగిక వేధింపులు

● హెడ్ కానిస్టేబుల్‌పై కేసు నమోదు

మావల, ఏప్రిల్25: ఓ వివాహితపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ ఒకరిపై కేసు నమోదు చేసినట్లు మావల ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు. మావలకు చెందిన జడిపెల్లి గణేష్ హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వరిస్తున్నాడు. పట్టణానికి చెందిన ఓ వివాహిత ఇంట్లోకి వెళ్లి ఆమెతో అసభ్యంగా ప్రవర్తించటానికి ప్రయత్నించాడు. ఆ వివాహిత కేకలు, అరుపులు వేయడంతో చుట్టూపక్కల వారంతా గూమిగూడటంతో గణేష్ పారిపోయాడు. కాగా బాధిత మహిళా మావల పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బదిలీపై వెళ్తున్న జిల్లా న్యాయాధికారికి సన్మానం

బోథ్, ఏప్రిల్25: జిల్లాప్రధాన న్యాయమూర్తిని డాక్టర్ వీవీఆర్ వరప్రసాద్ బదిలీపై వెళ్తుండటంతో గురువారం ఆయనను బోథ్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వామన్‌రావు దేశ్‌పాండే, ప్రధాన కార్యదర్శి అంగడి కేంద్రీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు కలిసి సన్మానించారు.

గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

● డీపీవో శ్రీలత

తలమడుగు, ఏప్రిల్ 25: జిల్లాలోని ఆయా గ్రామ పంచాయతీలో ఎలాంటి తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత కోరారు. గురువారం మండలంలోని కజ్జర్లదేవాపూర్, బరంపూర్ తదితర గ్రామపంచాయతీలు అకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీపీవో మా ట్లాడుతూ ప్రస్తుతం ఎండలు ఎక్కువ ఉన్నందున ఈపంచాయతీలో కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా ఆ యా గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీ సెక్రటరీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలని సూచించారు. అంతేకాకుండా జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద ఆయా పంచాయతీలో చేపడుతున్న హరితహారం నర్సరీలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా అధికారుల పర్యవేక్షించాలన్నారు. అంతేకాకుండా ప్రతీ పంచాయతీలో పారిశుధ్య నిర్వహణ పనులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఆయా గ్రామా పంచాయతీలు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బరంపూర్ తిరుమల కొండపై వెలిసిన శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్ర మాలు చేపట్టారు. ఇందులో ఎంపీడీవో వినోద్‌కుమార్, పంచాయతీ సెక్రటరీలు అనిల్‌రెడ్డి, అర్చన పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న డీపీవో శ్రీలత

మలేరియా నిర్మూలనకు కృషి చేద్దాం

సిరికొండ, ఏప్రిల్25: ప్రపంచ ఆరోగ్యసంస్థ లక్ష్యం మేరకు మలేరియాను సమూలంగా నిర్మూలించేందుకు ప్రతీఒక్కరూ కృషిచేయాల్సిన బాధ్యతఉందని డిప్యూటీ డీఎంఎచ్‌వో విజయ్ కుమార్ అన్నారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం కొండాపూర్ వైద్యసిబ్బందితో కలిసి కొండాపూర్ గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంఎచ్వో డాక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ మలేరియా నిర్మూలనకు నూతన ఆవిష్కరణలను అమలు చేయడం ద్వారా సున్నా మలేరియా చేరుటకు సమయం ఆసన్నమైందని, 2030 నాటికి మలేరియాను పారదోలటానికి దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. సమసమాజం దిశగా మలేరియా రహిత ప్రపంచ నిర్మాణం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. ఇందుకోసం ప్రతి శుక్రవారం డ్రైడేను పాటిస్తూ నీటి నిల్వలను గుర్తించి తొలిగించాలని, నీరు నిల్వ ఉంచకుండా చూసుకోవాలని నీటి తొట్టెలపై మూతలు ఉంచాలని, దోమలు కుట్టకుండా ప్రతీఒక్కరు దోమతెరలు వాడాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించి వైద్యసిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పిట్టబొంగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.ప్రతాప్‌నాయక్, వైద్యసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



కొండాపూర్‌లో అవగాహన ర్యాలీలో పాల్గొన్న డిప్యూటీ డీఎంఎచ్వో డా. విజయ్‌కుమార్

సంక్షిప్త సమాచారం

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

తాంసి, ఏప్రిల్25: ప్రపంచ మలేరియా వ్యతిరేక దినాన్ని గురువారం తాంసి మండల కేంద్రాల్లో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతీ వీధిలో తిరుగుతూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలంటూ సూచించారు. ముఖ్యంగా నిలిచిన మురికి నీటిని తొలగించేలా ప్రయత్నం చేయాలని వివరించారు. వ్యాధులు ప్రభలితే వెంటనే ప్రభుత్వ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ తులసి రామ్, స్వచ్ఛంద సేవకుడు పండరీనాథ్, సుధాకర్‌యాదవ్, గంపల పోచన్న, విలాస్, రాజు తదితరులు ఉన్నారు.

ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: ఎంపీపీ

జైనథ్, ఏప్రిల్ 25: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీలతో ప్రజలను నమ్మించి గద్దె నెక్కిందని, వాటి అమలులో విఫలమైందని జైనథ్ ఎంపీపీ ఎం.గోవర్ధన్ అన్నారు. గురువారం జైనథ్ మండలంలోని కౌటలో నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ గోవర్ధన్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు ఇచ్చి 2లక్షల రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాసంనర్సింగ్‌రావు, జైనథ్ మండల మాజీ ఎంపీపీ ఎస్.లింగారెడ్డి, మాజీ ఎంపీటీసీ గంగుల రుక్మన్న, నాయకులు కోరెడ్డి నర్సింగ్, గిమ్మా ఎంపీటీసీ కోలభోజన్న,సిర్సన్న సర్పంచ్ ఎం.ఊశన్న, కౌట ప్రజలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభించిన జాన్సన్ నాయక్

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 25 : బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు తరఫున ప్రచారం నిర్వహించేందుకు ప్రచార రథాన్ని బీఆర్‌ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు భుక్య జాన్సన్ నాయక్ గురువారం పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ అంటే ప్రజల్లో మంచి అభిమానం ఉందన్నారు. ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల కంటే రెట్టింపు ఉత్సాహంతో పని చేద్దామని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మడావి భీంరావు, మండల కోఆప్షన్ సభ్యులు మిర్జా జిలానీ బేగ్, పట్టణ అధ్యక్షులు కేంద్రే శ్యామ్, శ్రీనివాస్, విజయ్, పద్వాల్ బాలసింగ్ పాల్గొన్నారు.

జిల్లాను మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.నరేందర్ రాథోడ్

ఆదిలాబాద్ అర్బన్, ఏప్రిల్ 25: మలేరియారహిత జిల్లాగా ఆదిలాబాద్‌ను తీర్చిదిద్దాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్‌రాథోడ్ అన్నారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని డీఎంహెచ్‌వో కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు.దీనికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులతో కలిసి మలేరియా అవగాహన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి జిల్లాలో మలేరియా కాలేదన్నారు.ప్రభావం లేదని వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేయవద్దన్నారు. మళ్లీ అది ప్రబలే ప్రమాదం ఉందన్నారు. నిత్యం ర్యాపిడ్ ఫివర్‌సర్వే డ్రై డే నిర్వహిస్తూ దోమనివారణపై అ వగాహన కల్పించాలన్నారు. గిరిజన గ్రామాల్లో దోమతెరలను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, జిల్లా మలేరియానివారణ అధికారి డాక్టర్ శ్రీధర్, మెడికల్ అధికారులు, ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

టోల్‌ప్లాజా వద్ద రూ.లక్ష పట్టివేత

జైనథ్, ఏప్రిల్25: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటుచేసిన అంతరాష్ట్ర చెక్‌పోస్టు అయిన పిప్పర్‌వాడ టోల్‌ప్లాజా వద్ద బుధవారం రాత్రిజైనథ్ మండల ఎస్సై కె.పురుషోత్తం ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఉత్తరప్రదేశ్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారును అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా అందులో ఉన్న రూ.లక్షను స్వాధీనం చేసుకున్నారు. కారుఓనర్ మహమ్మద్ అస్లాంపై కేసునమోదు చేశారు. రూ.లక్షకు సంబంధించిన ఆధారాలు లేకపోవడంతో వాటిని సీజ్‌చేశారు. ఆ నగదును డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ టీంకి అప్పగించామని ఎస్సై పురుషోత్తం తెలిపారు.

మూడోసారి మోదీని ప్రధాని చేయాలి

● బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడంనగేష్

ఉట్నూర్, ఏప్రిల్ 25: ప్రజలంతా కలిసి నరేంద్రమోదీని మూడోసారి ప్రధాని చేయాలని బీజేపీ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి గోడంనగేష్ కోరారు. మండలంలోని సాలేవాడ, కోపర్‌గడ్ గ్రామాల్లో పార్లమెంట్ ఇన్‌చార్జీ, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయలశంకర్, మాజీ ఎంపీ రాథోడ్ రమేష్‌లతో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బీజేపీ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి గోడంనగేష్ గ్రామస్థులతో కలిసి కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అభివృద్ధి పనుల గురించి వివరించారు. అంతకుముందు కోపర్‌గడ్ గ్రామం వద్ద ఉపాధిహామీ కూలీలను పలకరించి ముచ్చటించారు. ఎంపీ అభ్యర్థి గోడంనగేష్, ఎమ్మెల్యే పాయలశంకర్, మాజీ ఎంపీ రాథోడ్‌రమేష్‌లు కమలం పువ్వుగుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ అశోక్, జిల్లా కార్యదర్శి కొండేరిరమేష్, మండల అధ్యక్షులు కోలిపాక రారాజశేఖర్, నందిరెడ్డి, బానోత్‌జగన్, దీపక్‌సింగ్ షెకావత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



కోపర్‌గడ్‌లో ప్రజలతో మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడంనగేష్



చిన్నారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే, మఠాధిపతి

కళారంగాల్లో కూచిపూడికి ప్రత్యేక స్థానం: ఎమ్మెల్యే

ఆదిలాబాద్ అర్బన్, ఏప్రిల్ 25: కళారంగాల్లో కూచిపూడికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని, విదేశీయులు కూడా గౌరవిస్తున్నారని ఎమ్మెల్యే పాయలశంకర్ అన్నారు. గురువారం గోపాలకృష్ణ మఠంలో అవంతి కూచిపూడి వేసవి శిక్షణ శిబిరాన్ని ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా గణపతికి మఠాధిపతి యోగానంద సరస్వతితో కలిసి పూజలుచేశారు. అనంతరం నృత్యగురువు అవంతితో మాట్లాడి శిక్షణ గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయలశంకర్ మాట్లాడుతూ చాలామందికి కళల పట్ల అభిరుచి ఉన్న వాటిని పూర్తిచేయలేక పోతున్నారన్నారు. కూచిపూడి అభిరుచి ఉన్న వారి కోసం అవంతి వేసవి శిక్షణ శిబిరం వేదిక అవుతుందన్నారు. చిన్నారులకు సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచి మన సంస్కృతిని సాంప్రదాయాలను పిల్లలకు చిన్నప్పటి నుంచే అలవాటు చేయాలని, ఇందులో తల్లిదండ్రుల పాత్ర చాలా కీలక మైందని తెలిపారు. ఇందులో చాంబర్‌ఆఫ్ కామర్స్ నాయకులు గండ్రత్ సంతోష్, బీజేపీ నాయకురాలు సునందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో అభివృద్ధి శూన్యం

● కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ ● పలు కాలనీల్లో ఇంటింటా ప్రచారం

ఆదిలాబాద్ అర్బన్, ఏప్రిల్ 25: పదేండ్ల బీజేపీ పాలనలో అభివృద్ధి శూన్యమని, ఈసారి కాంగ్రెస్ గెలవడం ఖాయమని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ అన్నారు. గురువారం పట్టణంలో ని వార్డునెంబర్ 27, 28, 29, 30, 31లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కోలిపూర, బొక్కలగూడ, ఖానాపూర్ తదితర కాలనీల్లో రోడ్‌షో నిర్వహించి ప్రజలను కలుస్తూ అభివాదం చేశారు. కాలనీకి వచ్చిన ఆమెకు ప్రజలు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ మాట్లాడుతూ పదేండ్ల బీజేపీ పాలనలో జిల్లాలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఆదిలాబాద్‌కు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కూడా సక్రమంగా ఇవ్వలేదని ఆరోపించారు. అభివృద్ధిని మరిచి ప్రజలకు అక్షింతలు ఇచ్చారనే ఆరోపణలు ప్రచారంలో తమకు చెప్పుతున్నారన్నారు. ఈసారి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకుంటామని ప్రజలు చెప్పడం సంతోషంగా ఉందన్నారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ అధికారం చేపట్టబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలందరి ఆశీర్వాదంతో అధికారంలోకి వస్తామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ జహీర్‌రంజాని, నాయకులు షకీల్, గంగాధర్, ముజ్జు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రంసుగుణను ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు



పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న ఆత్రంసుగుణ, కాంగ్రెస్ నాయకులు



నిర్మల్ జిల్లాలో ప్రపంచ మలేరియా వ్యతిరేక దినం



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 25 : ప్రపంచ మలేరియా వ్యతిరేక దినాన్ని గురువారం వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించారు. డాక్టర్ నయనారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత మూడేళ్లుగా జిల్లాలో ఒక్క మలేరియా కేసు నమోదు కాలేదన్నారు. భవిష్యత్‌లో కూడా అంకిత భావంతో పనిచేసి మలేరియా కేసులు నమోదు కాకుండా చూడాలన్నారు. మలేరియా వ్యాధిపై విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. డాక్టర్ రవీందర్ రెడ్డి మలేరియా నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తల గూర్చి వివరించారు. ఉపవైద్యాధికారి రాజేందర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ఆశాకార్యకర్తలు, ఆరోగ్య సహాయకులు సర్వేలైన్స్ కార్యక్రమాలు సక్రమంగా చేపట్టాలని భవిష్యత్‌లో మలేరియా వ్యాధి ప్రబలకుండా చర్యలు తీసుకోవచ్చునన్నారు. బి.రవీందర్, యూనిట్ అధికారులు, కనకయ్య, రాజు, వేణు, సూపర్‌వైజర్లు భోజారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



కుంటాల : మండల కేంద్రం కుంటాలలో గురువారం ప్రపంచ మలేరియా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకొని గ్రామ ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించారు. డబ్ల్యూహెచ్‌వో పిలుపు మేరకు నిర్మల్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కుంటాల వైద్యాధికారిని శృతి, వైద్య సిబ్బంది ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహిస్తూ మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియా వ్యాధిపై పోరాటం చేద్దామని నినాదాలు చేస్తూ, 2030 సంవత్సరం నాటికి మలేరియా నిర్మూలనకు కలిసి పనిచేద్దామని, దోమలు పుట్టకుండా, కుటకుండా చూసుకుందాం. మలేరియాను తరిమికొడదాం. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలేకుండా చూసుకుందాం. ప్రతి మంగళవారం డ్రైడేగా పాటిద్దామని నినాదాలు చేశారు.



స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్

ప్రతీ ఇంటికి వెళ్లి పోలింగ్ స్లిప్పులు ఇవ్వాలి

● తహసీల్దార్ రాజమోహన్

తలమడుగు, ఏప్రిల్ 25: ఓటుహక్కు కలిగిన ప్రతీ ఓటరు ఇంటికి వెళ్లి ఓటరు స్లిప్పులను అందించే బాధ్యత బీఎల్‌వోలదేనని తహసీల్దార్ రాజ మోహన్ కోరారు. గురువారం మండలకేంద్రంలోని రైతువేదికలో పంచా యతీ కార్యదర్శులు బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించి అనంతరం ఇంటి ంటికీ పోల్ స్లిప్పులు పంపిణీ కార్యక్రమాన్ని తహసీల్దార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల అధికారి కలెక్టర్ ఆదేశం మేరకు మండలంలో 27560 ఓటర్లకు 43పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతీఒక్కరు స్వచ్ఛందంగా ఓటుహక్కును వినియోగించుకో వాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలో పోలింగ్ చిట్టీల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో ఎంపీడీవో చంద్రశేఖర్ పంచాయ తీ సెక్రటరీ అశోక్, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్

సిరికొండ, ఏప్రిల్25: మండలకేంద్రంతోపాటు వాయిపేట్, చిమ్మన్‌గుడి, తదితర గ్రామాల్లో సాయంత్రం ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ స్థానిక నాయకులతో కలిసి గడప గడపకు తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహి ంచారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీ ప థకాలను వివరిస్తూ, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేతు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండ ల అధ్యక్షుడు షేక్ ఇమామ్, పార్టీ సీనియర్ నాయకులు సదానందం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రవి, తదితరులు పాల్గొన్నారు.

'ఓటమి భయంతో ఎమ్మెల్యేపై బీజేపీ నాయకుల విమర్శలు'

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 25: ఓటమి భయాంతోనే బీజేపీ నాయకులు ఖానా పూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌పై విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పా ర్టీ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం ఆరోపించారు. గురువారం మం డల కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహి ంచి బీజేపీ నాయకులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌పై విమర్శ లు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం సరికాదని, విమర్శల ను ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు సోమోరే నాగోరావు, మెస్రం నాగనాథ్, సోన్ కాంబ్లే జితేందర్, తులసీరామ్, పవార్ దుదరాం, తదితరులు పాల్గొన్నారు.



ఓటరు స్లిప్‌లను అందజేస్తున్న అధికారులు

జోరుగా నకిలీ విత్తనాల దందా

● విత్తనం మొలకెత్తక తీవ్రంగా నష్టపోయిన రైతులు ● వడ్డాడిలో కంపెనీ ప్రతినిధులను నిర్బంధించిన సోయా రైతులు

తాంసి, ఏప్రిల్ 25: ప్రముఖ విత్తన కంపెనీ గాయత్రి సీడ్ పేరుతో నకిలీ విత్తనాలు రాజ్యమేలుతున్నాయి. అమాయక రైతులను ఆసరా చేసుకున్న సదరు కంపెనీవారు మాయమాటలు చెప్పి నకిలీ విత్తనా లు అంటగట్టి తీవ్ర నష్టాలకు గురిచేస్తున్నారు. మంచి విత్తనాలు కదా అని నమ్ముకుని విత్తనాలు నాటి తీవ్రంగా నష్టపోయిన సంఘటన తాంసి మండలం వడ్డాడి గ్రామంలో చోటుచేసుకుంది. రైతులు తెలిపి న వివరాల ప్రకారం.. మండలంలోని వడ్డాడి గ్రామంలో జనవరి, ఫిబ్రవరి మాసాల్లో సుమారు 500 ఎకరాలలో 45మంది రైతులు రబీ లో సోయా సాగు చేశారు. విత్తనం బస్తా ధర రూ.3,100తో కొనుగోలు చేశామని రైతులు పేర్కొన్నారు. గాయత్రి సీడ్స్ పేరుతో ఉన్న వీటిని ఇచ్చోడ నుంచి కొనుగోలు చేసుకున్నారు. అయితే విత్తనాలు నాటి నెల లు గడుస్తున్నా ఖాత రాలేదు. దీంతో ఆందోళనకు గురైన రైతులు కం పెనీ ప్రతినిధులను గ్రామానికి పిలిపించారు. రైతుల మాట వినకపో వడంతో వారిని గ్రామ పంచాయతీలో నిర్బంధించారు. తమకు జరిగి న నష్టం చెల్లిస్తే తప్ప వదిలిపెట్టబోమని హెచ్చరించారు. దీనికి వారు ఒప్పుకోకపోవడంతో పోలీసులకు సమాచారం అందించి రైతులు తమకు జరిగిన విషయాన్ని పోలీసులకు వివరించారు. ప్రస్తుతం ఈ నకిలీ దందా పోలీస్‌స్టేషన్ వరకు వెళ్లింది. తమను ప్రభుత్వం, అధికా ర యంత్రాంగం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



రైతులు విత్తనాలు కొన్న రశీదు



రైతులు కొన్న విత్తన బ్యాగు

● అధికారుల పర్యవేక్షణ లేక..

రైతులకు నాణ్యమైన విత్తనాల గురించి వివరించాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయకపోవడంతోనే తమకు నష్టం వాటి ల్లిందని ఆ గ్రామ రైతులు పేర్కొంటున్నారు. తమకు ఏ విత్తనాలు మంచివో.. ఏవి నకిలీవో తెలియదని ఒకరికి చూసి ఒకరు సుమారు 45 మంది రైతులు విత్తనాలు తెచుకున్నామని తెలిపారు. గత నెల రోజుల నుంచి తమ పంట బాగా లేదని వ్యవసాయ శాఖ అధికారుల కు విన్నవించినా సరైన రీతిలో స్పందించకపోవడంతోనే తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తంచేశారు.



వడ్డాడి గ్రామ పంచాయతీ భవనం వద్ద విత్తన కంపెనీ ప్రతినిధులను నిర్బంధించిన రైతులు

● చేతులెత్తేస్తున్న కంపెనీ ప్రతినిధులు

తమకు జరిగిన నష్టానికి పరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తుండగా సంబంధిత కంపెనీ ప్రతినిధులు మాత్రం తమకు ఏమీ తెలియదని చేతులెత్తేస్తున్నారు. డీలర్లను సంప్రదించాలని చెప్తున్నట్లు రైతులు పేర్కొన్నారు. కోట్ల రూపాయల నష్టం జరిగినా ఏ ఒక్కరు స్ప ందించకపోవడం ఏమిటని రైతులు వాపోతున్నారు. తమ పరిహారం ఇవ్వకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని రైతులు హెచ్చరిస్తూ గురువారం తాంసి పోలీస్‌స్టేషన్ వద్దకు రైతులు బారులు తీరారు.



ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జాన్సన్‌నాయక్

'ఆదిలాబాద్‌లో గులాబీ జెండా ఎగురవేస్తాం'

ఉట్నూర్, ఏప్రిల్ 25: బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్ చార్జీ భుక్యజాన్సన్‌నాయక్ గురువారం ఉట్నూర్ మండలకేంద్రంలో గురువారం బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. అ నంతరం కార్యాలయంలో మండలస్థాయి నాయకులతో సమావేశం నిర్వహించి పార్లమెంట్ ఎన్నికల్లో ఆత్రంసక్కు గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని బూత్ స్థాయిలో నాయకుల ందరూ ప్రజలతో మమేకమవ్వాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అ నుసరించాల్సిన వ్యూహాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఉట్నూర్ మండల ప్రజా ప్రతినిధులు వైస్ ఎంపీపీ దావులే బాలాజి, నాయకులు పాల్గొన్నారు.

మలేరియాను తరిమికొడదాం

ఇంద్రవెల్లి, ఏప్రిల్25: దోమల నివారణతోనే మలేరియాను తరి మకొడదామని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ పిలుపుని చ్చారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం స్థానిక పీహెచ్‌సీ నుంచి మలేరియా నివారణ ర్యాలీ నిర్వహించి మలేరియా నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలనివారణ, నిర్మూలనపై అవగాహన కలిగిఉంటే మలేరియా రహిత సమాజం స్థాపించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సందీప్, హెల్త్ సూపర్ వైజర్ శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



మలేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న అధికారి

ఓటుహక్కును బాధ్యతగా వినియోగించుకోవాలి

● అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఖుష్బూ గుప్తా

భీంపూర్, ఏప్రిల్25: ఓటుహక్కు కలిగిన ప్రతీఒక్కరు బాధ్యతగా తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధి కారి, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్త సూచించారు. గురువారం భీంపూర్ మండలంలోని జలకోరి, కరంజి(టి) తదితర గ్రామాలను సందర్శించి ప్రజ లకు అవగాహన కల్పించారు. ప్రతీ ఇంటికివెళ్లి ఓటరు సమాచార స్లిప్‌ల ను అందజేయాలని బీఎల్‌వోలను ఆదేశించారు. జలకిరిలో కొత్త పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించారు. కరంటి(టి) అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టును తనిఖీ చేశారు. పీవోతో స్థానిక అధికారులు ఉన్నారు.

పార్లమెంట్ విచార్ విభాగ్ కోఆర్డినేటర్‌గా జావీద్ అహ్మద్ నియామకం

బోథ్, ఏప్రిల్25: ఆదిలాబాద్ పార్లమెంట్ విచార్ విభాగ్ కోఆర్డినేటర్‌గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జావీద్ అహ్మద్ పటేల్‌ను నియమి స్తూ ఏఐసీసీ విచార్ విభాగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్‌కుమార్ గురు వారం నియామకపు పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విచారణ కోఆర్డినేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. పార్లమెంట్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా గ్రామగ్రామాన ప్రచారం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, బజారత్నం, జడ్పీటీసీ మల్లెపూల నర్సయ్య పాల్గొన్నారు.

రిమ్స్‌లో మంచినీటి వసతిని కల్పించిన అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆదిలాబాద్,ఏప్రిల్25 (ఆంధ్ర జ్యోతి): జిల్లాకేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో 'తాగునీటి గోసా' అనే శీర్షికన ప్రచురితమైన ప్రచురితమైన కథనానికి రిమ్స్ అధికారులు స్పందించారు. గురువారం కలెక్టర్ రాజార్షిషా ఆదేశాల మే రకు రిమ్స్ డైరెక్టర్ జైసింగ్‌రాథోడ్ ఆధ్వర్యం లో మంచినీటి వసతిని కల్పించారు. పలు వార్డులో ఆర్వో ప్లాంట్లతో పాటు నీటిని చల్ల బరిచే ఫ్రిడ్జిలకు మరమ్మతులు చేయించా రు. అన్నివార్డుల్లో రోగులు వారి బంధువుల కు నీటి వసతి అందుబాటులో ఉండే విధం గా చర్యలు తీసుకున్నారు. వేసవి పరిస్థితుల దృష్ట్యా ఆసుపత్రికి వచ్చి పోయే రోగులకు శుద్ధనీటిని అందిస్తున్నామన్నారు. మంచినీటి సౌకర్యంతో పాటు అన్ని రకాల వసతులను కల్పిస్తున్నామని తెలిపారు.



తాగునీటి వసతిని పరిశీలిస్తున్న రిమ్స్ డైరెక్టర్, వైద్యులు

రేపు బీజేపీ గిరిజన మోర్చ సమావేశం

ఉట్నూర్, ఏప్రిల్ 25 : ఉమ్మడి జిల్లాలోని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చ ప్ర తినిధుల సమావేశం శనివారం ఉట్నూర్‌లో నిర్వహిస్తున్నామని బీజేపీ రాష్ట్ర నాయ కులు రాథోడ్‌రితేష్ తెలిపారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చే సిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ నిర్మల్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు చెందిన బీజేపీ గిరిజన మోర్చా ప్రతినిధులు ప్రతీఒక్కరు తప్పకుండా హాజరు కావాలన్నారు. ఈసమావేశానికి బీజేపీ లోక్‌సభ ఇ న్‌చార్జీ పాయలశంకర్, బీజేపీ అభ్యర్థి గోడం నగేష్, మాజీ ఎంపీ రాథోడ్‌రమేష్‌లు హాజరై పార్లమెంట్ ఎన్నికల్లో గిరిజన మోర్చ ప్రతినిధులు అనుసరించాల్సిన వ్యూ హాల గురించి వివరిస్తారన్నారు. ఈ సమావేశంలో కొండేరిరమేష్, కొలిపాక రాజశే ఖర్, ఆరెల్లి రాజలింగు, సీపతి లింగగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా తిని తొమ్మిది పశువుల మృతి

● రూ. నాలుగు లక్షల వరకు నష్టం

తాంసి, ఏప్రిల్ 25 :పంట పొలంలో ఉన్న యూరియా తిని తొమ్మిది పాలు ఇచ్చే ఆవులు మృతి చెందాయి. దీంతో సుమారు నాలుగు లక్షల రూపాయల వరకు నష్టం జరిగింది. వివరాల్లోకి వెళితే.. తాంసి మండలంలోని అట్నంగూడ గ్రామానికి చెందిన పశువులు చుట్టూ పక్కల అటవీ ప్రాంతంలో మేతకు వెళ్లాయి. ఈసమయంలో జొన్నకు పోసిన యూరియా చేనుల్లో మర్చిపోవడంతో ఆ యూరియాను ఆ పశువులు తిన్నాయి. దీంతో అవి కొద్ది సేపటికే మృతి చెందాయి. దీంతో సంబంధిత రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. అట్నంగూడ గ్రామానికి చెందిన దురువ చిన్నయ్య, మందాడి బాపూరావు, దుర్వా గంగాధర్, తలాంబ దత్తకు చెందిన పశువులుగా వైద్యులు గుర్తించారు. సంబంధిత రైతును బాధిత రైతులు ప్రశ్నించగా తల కొంత ఇస్తానని చెప్పినట్లు తెలిసింది. మొత్తం మీద పశువుల మృతి సంచలనం సృష్టించింది.

కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పోటీ పడుతున్న నాయకులు

బోథ్, ఏప్రిల్ 25: మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార పర్వం రోజురోజుకు పెరుగు తుంది. ప్రచార పర్వంలో రాష్ట్రస్థాయి మేధావులతో పాటు జిల్లాస్థాయి నాయకులు ప్రచార పర్వంలో నిమగ్నమయ్యారు. ఉదయం పూట పది గంటల వరకు ఆ తరువాత సాయంత్రం నాలుగు గంటల నుంచి ప్రచారాన్ని చేపడుతున్నారు. మండు టెండలకు నాయకులు, కార్యకర్తలు సేద తీరిన అనంతరం ప్రచారంలో నిగమ్నం అవుతున్నారు. రాత్రి 8 గంటల వరకు సైతం గ్రామాలలో ప్రజలతో కలిసి పార్టీ ప్రచారాన్ని చేపడుతున్నారు. గురువారం ఏఐసీసీ విచారణ రాష్ట్ర కో ఆర్డినేటర్ తుల అరుణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏలేటి అశ్విన్‌రెడ్డి గ్రూపుల వారీగా వారివారి అనుచరులతో కలిసి ప్రచారం చేపట్టారు. ప్రచారంలో పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తులో చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లోలపు పోశెట్టి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బి.మల్లేష్, నాయకులు యాటకారి రాజు, ప్రవీన్, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర ప్రభుత్వం దేశ రక్షణ బీజేపీతోనే సాధ్యం

బోథ్, ఏప్రిల్ 25 : సుస్థిర పాలన దేశ రక్షణ కేవలం భారతీయ జనతా పార్టీకే సాధ్యమని బీజేపీ నాయకులు జక్కుల వెంకటేష్, నల్ల గంగయ్య పేర్కొన్నారు. గురు వారం మండల కేంద్రంలోని మైసమ్మ గదిలో ఇంటింటా ప్రచారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం పాటుపడాలని ఓటర్లకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ఓడించాలి : బీఆర్ఎస్

బోథ్, ఏప్రిల్ 25 : సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆత్మ మాజీ చైర్మన్ మల్లెపూల సుభాష్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని బీఆర్ఎస్ పార్టీ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సాయినగర్ కాలనీలో పార్టీ ప్రచారం నిర్వ హించి కాంగ్రెస్ పార్టీ మోసాన్ని ప్రజలకు వివరించారు.

రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యంపై అదనపు కలెక్టర్ ఆగ్రహం

● నిర్మల్ జిల్లా కుంటాల మండలం అంబకంటి గ్రామ సెక్రటరీపై చర్యతీసుకుంటామని హెచ్చరిక



కుంటాల మండలం అంబకంటిలో గోదాంను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

కుంటాల, ఏప్రిల్, 25 : కుంటాల మండలంలోని అంబకంటి గ్రా మపంచాయతీ రికార్డుల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని ఇందుకు సంబంధించి జిల్లా పంచాయతీ అధికారికి నివేదికలు పంపి తగు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ హెచ్చ రించారు. గురువారం కుంటాల మండలంలోని అంబకంటి తాండా, అంబకంటి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా అంబకంటిలో నూతనంగా నిర్మించిన గోదాంను పరి శీలించారు. అనంతరం నర్సరీ, వైకుంఠదామం, పంచా యతీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆయ న పరిశీలించారు. అనంతరం అంబకంటి గ్రామపంచాయతీలో రికార్డులను పరిశీలించగా రికా ర్డుల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. పంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యం మూలంగానే రికార్డుల నిర్వహణ సరిగా లేదని రికార్డు లన్నింటిని జిల్లా పంచాయతీ అధి కారికి నివేదించి సెక్రటరీపై చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొ న్నారు. గ్రామపంచాయతీలలో ప్రజా ప్రతినిధుల పాలన ముగిసి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగు తుంది. ఇలాంటి సమయంలో రికార్డుల నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో అధికారుల పనితీరుపై ఉన్నతా ధికారులతో పాటు ప్రజలు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు.

నర్సరీల్లో వందశాతం మొక్కలు పెరిగేలా చూడాలి

నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజన్ అహ్మద్



కుభీర్ నర్సరీని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



కుభీర్‌లోని జెడ్పీ పాఠశాలను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

కుభీర్, ఏప్రిల్ 25 : మండలంలోని గ్రామపంచాయతీల ఆధ్వ ర్యంలో చేపడుతున్న నర్సరీల్లో వందశాతం మొక్కలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ ఫైజన్ అహ్మద్ అన్నారు. గురువారం జుమ్డా, రాజురాలో ఏర్పాటు చేసిన నర్సరీలను పరి శీలించి మొక్కలను వేసవి నుంచి కాపాడేందుకు గ్రీన్‌మ్యాట్‌ను ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా నీటిని అందించాలని సూచిం చారు. కుభీర్ ఉన్నత, ప్రైమరీ పాఠశాలలో, రాజురా ప్రాథమిక పాఠశాలల్లో చేపట్టిన అమ్మ ఆదర్శ పనులను విద్యాసంవత్సరం ప్రారంభం లోపు పూర్తి చేయాలని సూచించారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో గోవర్ధన్, ఏపీవో హరిలాల్ పాల్గొన్నారు.

బంజారాలకు ప్రాధాన్యత ఇవ్వలేదని పెంబి నివాసి నామినేషన్



నామినేషన్ పత్రాన్ని దాఖలు చేస్తున్న జైవంత్‌రావు

పెంబి, ఏప్రిల్ 25 : ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థిగా పెంబి మండలంలోని పెంబి తండాకు చెందిన భూక్యా జైవంత్ రావు నామినేషన్‌ను గురువారం ఆయన ఆదిలాబాద్‌లో నామినేషన్ పత్రాలను అందజేశారు. బంజారావర్గంకు ప్రధాన పార్టీల నుండి టికెట్ రాకపోవడం వలన ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు.

ఆచార్య కోదండరాంను కలిసిన నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు

నిర్మల్ కల్చరల్, ఏప్రి ల్ 25 : ఆచార్య కోదండ రాంను నిర్మల్ డీసీసీ అ ధ్య క్షుడు కే.శ్రీహరిరావు గురువారం మర్యాద పూ ర్వకంగా కలుసు కున్నా రు. స్థానిక ఏఎన్‌రెడ్డి కా లనీలో ఆయనను శాలు వాతో సన్మానించారు. వచ్చే నెల జరిగే పార్ల మెంట్ ఎన్నికల్లో అనుస రించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు సమా చారం. నాయకులు ఎర్ర వోతు రాజేందర్, కొట్టే శేఖర్, తదితరులు కోదం డరాంను కలిసిన వారిలో ఉన్నారు.



కోదండరాంను సన్మానిస్తున్న శ్రీహరిరావు

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



భైంసా రూరల్, ఏప్రిల్ 25 : మండలంలోని దేగాం గ్రామంలో గురువారం బాల్య వివాహాలపై మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ భారతి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ అమ్మాయిలకు 18 సంవత్సరాలు అబ్బాయిలకు 21 సంవత్సరాలు ఉన్నప్పుడే వివాహం చేయాలని తెలిపారు. చిన్న వయసులో వివాహాలు చేసినచో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని సూచించారు. బాల్య వివాహాలు చేసినచో వెంటనే సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకట లక్ష్మి, జనరల్ స్పెషలిస్ట్ జ్యోతి, మౌనిక, పంచాయతీ కార్యదర్శి భోజన్న, అంగన్‌వాడీ టీచర్స్ కిషోర్, బాలికలు, మహిళలు పాల్గొన్నారు.

andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 40.1, కనిష్ఠం 28.5



నిర్మల్

జిల్లా వార్తలు

శుక్రవారం 26 ఏప్రిల్ 2024

ఇసుక తరలింపునకు ఎత్తుగడ





తహసీల్దార్ జారీ చేసిన అనుమతి పత్రం



ఇసుకను లోడ్ చేసిన దృశ్యం (ఫైల్)

- జిల్లాలో అనుమతుల పేరిట అక్రమ ఇసుక దందా
- గత కొద్ది రోజుల క్రితం సోమర్‌పేట్‌లో 102 ట్రాక్టర్ల ఇసుక సీజ్
- బాసరలో ప్రభుత్వ నిర్మానాలకు సదరు సీజ్ చేసిన ఇసుకకు అనుమతి
- సీజ్ చేసిన ఇసుకను తరలించే క్రమంలో ఇతర ప్రాంతాల నుంచి ఇసుక తరలింపు
- నిన్నా మొన్నటి వరకు ఓ బీఆర్ఎస్ నాయకుడు.. తాజాగా అధికార పార్టీ నేత ఎంట్రీ

నిర్మల్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి ప్రసాదించిన వనరులను కొల్లగొట్టి కోట్లకు పడగలెత్తడమే లక్ష్యంగా కొంత మంది నాయకులు ఎత్తుగడలు వేస్తున్నారు. ఖానాపూర్ ప్రాంతం నుంచి ఇసుకను తరలించి సొమ్ము చేసుకునేందుకు ప్రతీఏడు ఏదో కొత్త రకమైన ఎత్తుగడతో కొంతమంది ఇసుక మాఫియా పన్నుతున్న వ్యూహాలతో అధికారులే తికమక పడాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. అనుమతుల పేరిట సదరు ఇసుక స్మగ్లర్లు సాగిస్తున్న దందాతో ఈ ప్రాంతంలోని ఇసుక మొత్తం ఇతర ప్రాంతాలకు తరలిపోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సామాన్యుడు ఒక్క ట్రిప్పు ఇసుకను తెచ్చుకుంటే రూ. 5 వేల నుండి 10 వేల వరకు జరిమానాలు విధించే అధికారులు సదరు వైట్‌కాలర్ స్మగ్లర్స్ సాగిస్తున్న దందాకు మాత్రం సలాం కొట్టి గేట్లు ఎత్తుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలో నిన్న మొన్నటి వరకు బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ నాయకుడు సాగించిన ఈ దందాపై తాజాగా అధికార పార్టీకి చెందిన ఓ నేత కన్ను పడినట్లు చెబుతున్నారు. దీంతో ఖానాపూర్ ప్రాంతంలోని విలువైన ఇసుక నిల్వ లను అక్రమంగా తరలించడాన్ని అడ్డుకోవలసిన అధికారులు సైతం మాట తీయలేని పరిస్థితిలో అధికార పార్టీ నాయకులకు తలొగ్గాల్సి వచ్చిందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఖానాపూర్ కేంద్రంగా నిర్మల్ జిల్లాలో అనుమతుల పేరిట సాగుతున్న అక్రమ ఇసుకదందాపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

అనుమతుల పేరిట అక్రమ దందా

గత కొన్నేళ్లుగా ఖానాపూర్ ప్రాంతంలో కొంతమంది ఇసుక స్మగ్లర్లు ఒక మాఫియాగా ఏర్పడి చుట్టుపక్కల ఉన్న వాగులు, ఒర్రెల నుంచి ఇసుకను తవ్వి డంపులుగా పోయడం ఆ ఇసుక డంపులను అధికారులచే ఉద్దేశపూర్వకంగానే సీజ్ చేయిస్తారు. ఆ తర్వాత ప్రభుత్వ పనులకు అనుమతి అంటూ జిల్లా ఉన్నతాధికారుల నుంచి అనుమతి పత్రాలను సృష్టించుకుని ఆ సీజ్ చేసిన ఇసుకను జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాలకు తరలిస్తారు. ప్రభుత్వ నిర్మాణాల కోసమని అను మతులు పొంది ఆ నిర్మా ణాల వద్ద ఒక్క ట్రిప్పు ఇసుక పోస్తే బయట మార్కెట్‌లో 10 ట్రిప్పుల ఇసుకను అమ్ముకుంటున్నారనే ఆరోపణలున్నాయి. తాజాగా ముథోల్ నియోజకవర్గంలో చేపడుతున్న ప్రభుత్వ పనుల కోసమని ఖానాపూర్ మండలంలోని ఎర్వచింతల్‌లో సీజ్ చేసిన ఇసుకకు ఖానాపూర్ తహ సీల్దార్ అనుమతి ఇచ్చారు. గతంలో టెండర్లను నిర్వహించి సదరు ఇసుకను తరలించే అధికారులు తాజాగా ఎటువంటి టెండర్లు లేకుం డానే నేరుగా క్యూబిక్ మీటర్‌కు ఇంత అని లెక్కగట్టి ప్రభుత్వానికి డబ్బులు కట్టి ఇసుకను తరలిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ కేవలం సీజ్ చేసిన ఇసుక కాకుండా ఆ ఇసుక మాటున ఇతర ప్రాంతాలలో డంపు చేసిన ఇసుకను తరలిస్తూ సదరు ఇసుక మాఫియా సొమ్ము చేసుకుంటుండడం పట్ల స్థానికులు మండిపడుతున్నారు. ప్రభుత్వ నిర్మాణాల కోసమని ఖానాపూర్ ప్రాంతం నుంచి తరలిస్తున్న ఇసుక నిర్మల్, భైంసా, ముథోల్‌తో పాటు నిజామాబాద్ జిల్లాకు సైతం తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా మొత్తానికి అనుమతుల పేరిట ఖానాపూర్ కేంద్రంగా అక్రమ ఇసుక తరలింపుకు ఇసుక మాఫియా వేసిన ఎత్తుగడ పలువురిని విస్మయానికి గురిచేస్తోందని చెబుతున్నారు.

అధికారుల తీరుపై అనుమానాలు

ఖానాపూర్ మండలం సోమర్‌పేట్‌లో గత కొద్దిరోజుల క్రితం 102 ట్రాక్టర్ల ఇసుకను అధికారులు సీజ్ చేశారు. ఈ సీజ్ చేసిన ఇసుక ఉన్నది ఎంత అనుమతుల పేరిట ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నది ఎంత అనే వివరాలను అడిగితే రెవెన్యూ అధికారులు స్పష్టమైన సమాచారం ఇవ్వకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఖానాపూర్ మండలంలో పలు ప్రభుత్వ నిర్మాణాల కోసం ఆయా ప్రభుత్వ శాఖలకు అనుమతి ఇచ్చిన అధికారులు సదరు ఇసుక ప్రభుత్వ పనుల కోసమే కాకుండా ఇతర ప్రాంతాలలో డంపు చేస్తున్న విషయాలను పట్టించుకోకపోవడం వెనుక అంతర్యమేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇలా ప్రభుత్వ పనుల కోసం అని చెప్పి సమీపంలోని వాగులలో, ఒర్రెలలో ఇసుకను తోడేస్తూ ఇతర ప్రాంతాలలో డంపింగ్ చేస్తూ మండలం దాటించి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా బుధవారం సాయంత్రం రెవెన్యూ భూమిలో ఇసుక నింపుతున్న ఓ లారీని పట్టుకున్న అటవీశాఖ అధికారులు సదరు లారీని రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. సదరు లారీ వివరాలు తెలపాలని తహసీల్దార్‌ను అడిగితే ఇంకా విచారణ కొనసాగుతుందని తెలపడం కొసమెరుపు.



ఎర్వచింతల్ వద్ద ఇసుకను తరలించేందుకు వచ్చిన లారీని అడ్డుకున్న స్థానికులు (ఫైల్)

విచారణ చేస్తున్నాం

ఖానాపూర్ మండలం నుండి బాసర ప్రాంతంలోని ప్రభుత్వ నిర్మాణాల కోసం నిర్మల్‌కు చెందిన ఓ లారీకి అనుమతి ఉంది. కాగా ఎర్వచింతల్ నుండి ఇసుకను తరలించాల్సి ఉండగా రామ్ రెడ్డి పల్లె వద్ద ఇసుకను లోడ్ చేసినట్లు తెలిసింది. అటవీ శాఖ అధికారులు లారీని పట్టుకుని మాకు అప్పగించారు. ఈ అంశంపై విచారణ చేస్తున్నాం.

- శివరాజ్, తహసీల్దార్, ఖానాపూర్

ముగిసిన వీరబ్రహ్మేంద్రస్వామి పారాయణం



బ్రహ్మంగారి కాలజ్ఞానం గానం చేస్తున్న కళాకారులు

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 25 : నిర్మల్‌లోని రామారావు బాగ్‌లో గురువారం వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత పారాయణం వైభవంగా ముగిసింది. శనివారం నుండి ఈ పారాయణాన్ని వరంగల్ ప్రాంతానికి చెందిన సోమ నారాయణచారి బృందం పారాయణం చేశారు. బ్రహ్మంగారి కాలజ్ఞానం కళ్లకు కట్టినట్లు కళాకారులు వివరించారు. జీవ సమాధి ఘట్టంతో పారాయణం ముగిసింది. కాలనీ వాసులు, భక్తులు శ్రద్ధగా ఆలకించారు.

కేజీబీవీ ఫలితాల్లో నిర్మల్‌కు ప్రథమస్థానం

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 25 : ప్రభుత్వం విడుదల చేసిన కేజీబీవీ ఫలితాల్లో నిర్మల్ జిల్లా 88.42 శాతంతో రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలిచింది. జిల్లాలోని 12 కేజీబీవీల్లో 635 మంది నమోదు కాగా 613 మంది పరీక్షకు హాజరయ్యారు. 542 మంది ఉత్తీర్ణులయ్యారు. యాదాద్రి, భువనగిరి జిల్లా 50.39 శాతంతో చివరి స్థానంలో నిలిచింది.

ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ కళాశాల విజయభేరి



అభినందిస్తున్న డీఐఈవో పరుశురాం

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 25 : ఇటీవల విడుదలైన 2024 ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్థానిక ప్రియదర్శిని నగర్‌లోని ఎస్ఆర్ బాలికల జూనియర్ కళాశాల విజయభేరి మోగించింది. ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్టేట్ ఉత్తమ ఫలితాలు సాధించారు. ద్వితీయ బైపీసీ విభాగంలో సీహెచ్ అక్షయ 990, ఎల్. శ్వేత 983, బి. స్నేహ 982 మార్కులు సాధించారు. ఎంపీసీలో కీర్తి 988, డి. శ్రేష్ఠ 988 సాధించారు. మొదటి సంవత్సరంలో బైపీసీలో వైష్ణవి 437, శ్రీహర్ష 436, ఎంపీసీలో శ్రీనిధి 466, కే. వైష్ణవి 466, మహేశ్వరి 465 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. డీఐఈవో పరుశరాం, యాజమాన్యం, ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు.

'కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి'



ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న మల్లారెడ్డి

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 25 : వచ్చే నెల పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని కోరుతూ గురువారం నిర్మల్ మండలం కౌట్ల(కే) గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అల్లూరి మల్లారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రజలకు మేలు జరుగుతుందని, చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు గంగాధర్, మాజీ ఉప సర్పంచ్ నర్సారెడ్డి, అమీన్, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఓటింగ్ కోసం మహారాష్ట్రకు తరలిన ఓటర్లు



మహారాష్ట్ర బస్సు సర్వీసు వద్ద ఓటర్ల రద్దీ

భైంసా, ఏప్రిల్ 25 : పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మహారాష్ట్రలోని పలు పార్లమెంట్ స్థానాల పరిధిలో జరుగనున్న ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనేందుకు ఇక్కడ నివాసముంటున్న అక్కడి ఓటర్లు తరలివెళ్లారు. శుక్రవారం నాందేడ్ పార్లమెంట్ పరిధిలో ఎన్నికలు జరుగనున్నాయి. ఉపాధి, వ్యాపారం,ఉద్యోగం తదితర వాటి కోసం నాందేడ్ పార్లమెంట్ పరిధిలోని అధిక మంది జిల్లా పరిధిలోని భైంసా, నిర్మల్ తదితర ప్రాంతాల్లో వచ్చి స్థిరపడ్డారు. అయితే వారందరూ తమ పార్లమెంట్ పరిధిలో జరుగనున్న ఎన్నికల్లో ఓటు వేసేందుకు గాను అధికంగా తరలివెళ్లారు.గురువారం భైంసా మీదుగా నాందేడ్, బోకర్, కీని, హిమాయత్‌నగర్ తదితర రూట్లలో ప్రయాణించే అంతరాష్ట్ర బస్సు సర్వీసులలో వారందరూ ఓటు వేసేందుకు పయనమయ్యారు. ఈ క్రమంలో అంతరాష్ట్ర బస్సు సర్వీసులన్నీ ఓటింగ్ కోసం వెలుతున్న ప్రయాణీకులతో క్రిక్కిరిసిపోయాయి రద్దీగా కనిపించాయి.

స్టేట్ ర్యాంకర్‌ను సన్మానించిన ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్

భైంసా,ఏప్రిల్ 25 : ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిన గడ్పాలే సృజనను భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ అభినందించి ఘనంగా సన్మానించారు. గురువారం సబ్ డివిజన్ పోలీసు కార్యాలయంలో బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించిన గడ్పాలే సృజనకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ మాట్లాడుతూ పట్టణ పోలీసు స్టేషన్ లో కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న గడ్పాలే అంబాదాస్ కూతురు గడ్పాలే సృజన రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకర్‌గా నిలవడం పోలీసు శాఖకే గర్వకారణంగా నిలిచిందన్నారు. భవిష్యత్తులో ఇదే తరహ ర్యాంక్‌లు సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అకాంక్షించారు. ఇందులో టౌన్ సీఐ రాజారెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.



రాష్ట్ర రెండవ ర్యాంకర్ గడ్పాలే సృజనను సన్మానించిన ఏఎస్పీ

ఈజీఎస్ సిబ్బందిపై.. చర్యలు తీసుకోవాలని వినతి

కుభీర్, ఏప్రిల్ 25 : ఉపాధిహామి పథకం పనుల్లో అక్రమాలకు పాల్పడుతున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గురువారం పలు డిమాండ్స్‌లతో కూడిన వినతి పత్రాన్ని డీఆర్‌డీవో విజయలక్ష్మీకి డొడర్న రాంనాయక్ తండా వాసులు అందించారు. ఈ సందర్భంగా రాథోడ్ కార్తిక్ మాట్లాడారు. తాండాలో ఉపాధిహామీ పనులు జరగడం లేదని, ఇక్కడి ఉపాధిహామి క్షేత్ర సహాయకుడు, పంచాయతీ కార్యదర్శి, కూలీలను నుంచి డబ్బులు కలెక్ట్ చేస్తూ ఇచ్చిన వారి అకౌంట్‌లో కూలీ డబ్బులు చెల్లిస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. అక్రమాలకు పాల్పడుతున్న వారిపై జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్తిక్, అంబదాస్, రాజు, అఖిల్, సచిన్, తానాజీ, తదితరులున్నారు.

మార్పు కోసం ఆలోచించి ఓటు వేయాలి

టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం



ఉపాధి హామీ కూలీల సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కోదండరాం

దిలావర్‌పూర్, ఏప్రిల్ 25 : మండలంలో ఇథనాల్ పరిశ్రమ నిర్మాణాన్ని ఆపేందుకు మీతో పాటు నిలబడుతా మీ కోసం కొట్లాడుతానని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. గురువారం నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా దిలావర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన ఉపాధి హామీ కూలీలు, రైతులతో మాట్లాడారు. ఇథనాల్ పరిశ్రమ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన రైతులపై అప్పటి ప్రభుత్వం కేసులు పెట్టడం దారుణమన్నారు. అయితే రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తి వేయాలని ప్రొఫెసర్ హరగోపాల్, నేను సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కోరామని, వెంటనే సీఎం పోలీస్ ఉన్నతాధికారులను పిలిచి కేసులు ఎత్తివేసే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారని చెప్పారు.

మోదీ హయాంలో దేశంలో అసమానతలు పెరిగాయి

నరేంద్ర మోదీ హయాంలో దేశంలో అసమానతలు పెరిగాయని కోదండరాం అన్నారు. పేదల పొట్టగొట్టి పెట్టుబడి దారులకు దేశ సంపదను దోచి పెడుతున్నారని ఆరోపించారు. ఉపాధి హామీ పథకానికి రూ. 2.73 లక్షల కోట్లు ఇస్తే అందరికీ 100 రోజుల పని దొరుకుతుందన్నారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే పని కల్పించి, మిగతా వారిని విస్మరిస్తున్నారన్నారు. మనం కొనుక్కునే వస్తువుల రేట్లు పెరిగి, మనం అమ్ముకునే వస్తువుల రేట్లు తగ్గిపోయాయని అన్నారు. దీంతో రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారన్నారు. అప్పులు పెరిగి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని చెప్పారు. మన అందరి ఓటు సమాన మైనప్పుడు దేశ సంపదను పంచే కాడికి రాగానే పెద్దోళ్లకు ఒక న్యాయం, పేదోళ్లకు ఒక న్యాయం ఎందుకని ప్రశ్నించారు.

మార్పు కోసమే కాంగ్రెస్‌కు మద్దతు

నేను తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడినోన్ని, నేను కాంగ్రెస్ వ్యక్తిని కాను... టీజేఎస్ పార్టీని స్థాపించి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కొట్లాడుతున్నా... అయితే నేను కాంగ్రెస్‌కు ఎందుకు మద్దతు ఇస్తున్నానంటే దేశంలో అసమానతలు పోవాలని, అందరికీ సమాన న్యాయం జరగాలని, అది కాంగ్రెస్ చేస్తుందన్న నమ్మకంతో ఆ పార్టీకి మద్దతు ఇస్తున్నానని కోదండరాం అన్నారు. ఇథనాల్ పరిశ్రమ రద్దు కోసం నన్ను అడిగినట్లే అన్ని పార్టీ వాళ్లను అడగాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు విజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పత్తిరెడ్డి రాజేశ్వం రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాగర్ రెడ్డి, రాజారెడ్డి, సలీం, రమణ, విజయ్, సప్పల రవి, దయాకర్, రాజు, మహేందర్, పాల్దే అనిల్, ఓడ్నం కృష్ణ, కోడె నవీన్, తదితరులు పాల్గొన్నారు.

కోదండరాం పర్యటనలో స్వల్ప వాగ్వివాదం



బీజేపీ, కాంగ్రెస్ మద్దతు దారుల వాగ్వాదం

తెలంగాణ జనసమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం పర్యటనలో స్వల్ప వాగ్వివాదం చోటుచేసుకుంది. కోదండరాం పర్యటనలో భాగంగా దిలావర్‌పూర్‌లోని లింగోజీ చెరువులో పనిచేస్తున్న ఉపాధి కూలీల వద్దకు చేరుకున్నారు. కోదండరాం తన ప్రసంగంలో మోదీ ప్రస్తావన తెస్తూ దేశంలో మార్పు రావాలని, పెద్దోడికి, పేదోడికి సమన్యాయం ఉండాలని, మార్పు కోసం ఆలోచించి ఓటు వేయాలన్నారు. మోదీ ప్రస్తావన తెస్తూ విమర్శించడంతో కూలీల్లో ఉన్న బీజేపీ మద్దతు దారులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఇథనాల్ పరిశ్రమ రద్దుపై మాట్లాడు తారని చెప్పి రాజకీయాలు మాట్లాడటం తగదని, మీరు ఓట్ల కోసం వస్తే ఇళ్లల్లో ప్రచారం చేసుకోవాలన్నారు. మీరు ఇథనాల్ పరిశ్రమ రద్దుపై మాట్లాడటానికి వచ్చారా... లేక రాజకీయాలు మాట్లాడటానికి వచ్చారా అని ప్రశ్నించారు. దీంతో కాంగ్రెస్ మద్దతు దారులు అందుకున్నారు. ఇష్టముంటే ఓటు వేయండి లేదంటే లేదు కానీ ఇలా లొల్లి పెట్టడం మంచిది కాదన్నారు.. కేసులతో ఇబ్బందిపడుతున్నాం. ప్రభుత్వం ఒక్క కలం పోటుతో కేసులను తొలగించవచ్చు కదా అని బీజేపీ మద్దతు దారులు అన్నారు. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడంతో ఇరు పార్టీల మద్దతు దారుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది.

ప్రొఫెసర్ కోదండరాం పర్యటనలో భాగంగా ప్రొఫెసర్ కోదండరాం దిలావర్‌పూర్ - గుండంపల్లి గ్రామాల మధ్య నిర్మించ తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమ స్థలాన్ని సందర్శించారు. చుట్టూ ఉన్న రైతులతో మాట్లాడారు. ఇథనాల్ పరిశ్రమ రద్దు కోసం చొరవ తీసుకోవాలని రైతులు కోరారు. పరిశ్రమ రద్దయ్యే వరకు మీతో కలిసి పోరాడుతానని కోదండరాం హామీ ఇచ్చారు. సీఎంతో మరోసారి మాట్లాడి పరిశ్రమను రద్దు చేయాలన్న మీ విజ్ఞప్తిని సీఎంకు వివరిస్తానని అన్నారు. అనంతరం దిలావర్‌పూర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు కోదండరాంను శాలువాతో సన్మానించారు.



ఇథనాల్ పరిశ్రమ బాధితులతో ప్రొఫెసర్ కోదండరాం

సీఎంఆర్ సరఫరా ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి : కలెక్టర్



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 25 : కస్టం మిల్లింగ్ రైస్ సరఫరా వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం సీఎంఆర్ సరఫరాతో పాటు ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మిల్లింగ్ బియ్యం సేకరణలో జిల్లాస్థానం మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే కొనుగోళ్లు చేపట్టాలని ఆదేశించారు. కేంద్రాల్లో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవా లన్నారు. సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్, అధికారులు నందిత, శ్రీకళ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అప్పులబాధతో రైతు ఆత్మహత్య



పోశెట్టి(ఫైల్)

తానూర్, ఏప్రిల్ 25 : మండల కేంద్రం తానూర్‌కు చెందిన డొంతులోడు పోశెట్టి(40) గురువారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై లోకం సందీప్ తెలిపారు. వివరాల ప్రకారం.... మృతుడు పోశెట్టి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. గత సంవత్సరం తన కూతురి పెళ్లి చేయగా, అయిన అప్పుల గురించి ఎల్లప్పుడు బాధ పడేవాడు. ఈ క్రమంలో తెల్లకల్లుకు బానిసై గురువారం తన చేనులోని వేపచెట్టుకు ఉరి వేసుకొని చనిపోయినట్లు తెలిపారు. మృతుభార్య మాన్యాబాయి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ద్విచక్ర వాహనాలు ఢీ : ఒకరి మృతి



గంగాప్రసాద్ మృతదేహం

భైంసా రూరల్, ఏప్రిల్ 25 : మండలంలోని సిరాల గ్రామ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో ఒకరు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... తానూర్ మండలం బోంద్రట్ గ్రామానికి చెందిన గంగాప్రసాద్(23) తన ద్విచక్ర వాహనంపై భైంసా వైపు వస్తుండగా ఝరి గ్రామానికి చెందిన ప్రకాష్ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో గంగాప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా ప్రకాష్ ద్విచక్ర వాహనంపై వస్తున్న అర్చనకు స్వల్ప గాయాలు కాగా, ప్రకాష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రకాష్, అర్చన

ద్విచక్రవాహనం చోరీ

కుంటాల, ఏప్రిల్, 25 : మండలంలోని కల్లూర్ సాయిబాబా ఆలయ ప్రాంగణం నుంచి గురువారం ద్విచక్రవాహనం చోరీకి గురైనట్లు ఎస్ఐ రజనీకాంత్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు లోకేశ్వరం మండలం రాజురా గ్రామానికి చెందిన రాజశేఖర్ ద్విచక్రవాహనంపై కల్లూరు సాయిబాబా ఆలయానికి వచ్చి ఆలయ ప్రాంగణంలో ద్విచక్రవాహనాన్ని నిలిపి ఆలయంలో పూజలు నిర్వహించుకొని వచ్చే సరికి ద్విచక్ర వాహనం కనిపించలేదు.